పరిచయం


ప్లాస్టరింగ్ అనేది ఇటుక లేదా బ్లాక్ నిర్మాణాల ఉపరితలాల మీద పూసే ఒక పలుచని మోర్టార్ పొర. ఇది ఆ ఉపరితలం నునుపుదనాన్ని మెరుగ్గా చేయడంతో పాటు తేమ నిరోధక అవరోధంగా కూడా పనిచేస్తుంది. సాధారణంగా, పుట్టి మరియు పెయింట్ వేయడానికి ముందు లోపలి మరియు బయటి గోడలకు ప్లాస్టరింగ్ చేస్తారు.

ఉపరితలం సిద్ధం చేయడం

ప్లాస్టర్ రకాలు:
సిమెంట్ ప్లాస్టర్
జిప్సమ్ ప్లాస్టర్
సున్నం ప్లాస్టర్

- ఉపరితలం శుభ్రంగా, దుమ్ము, మలినాలు మరియు ఇతర వ్యర్థాలు లేకుండా చూడండి.
- ప్లాస్టరింగ్ ప్రారంభించే ముందు ఉపరితలాన్ని తడిగా చేయండి (మరీ ఎక్కువగా నీళ్లు పోయకండి).
- తాపీ పని చేసేటప్పుడు ప్లాస్టర్‌కి పట్టు లభించడం కోసం జాయింట్లను 12 mm వరకు లోతు చేయండి.
- RCC ఉపరితలాల మీద ప్లాస్టరింగ్ చేసే సమయంలో, ప్లాస్టరింగ్ గట్టిగా పట్టుకోవడం కోసం లోతుగా గాట్లు పెట్టడం మర్చిపోకండి.

మోర్టార్ సిద్ధం చేయడం



గుర్తుంచుకోండి: ఎల్లప్పుడూ ప్లాస్టర్ మెటీరియల్స్‌ని నీటిలో పోయాలే తప్ప, వాటిలో నీళ్లు పోయకూడదు. మోర్టార్ తగినంత చిక్కగా మారిన తర్వాత, అది గట్టిపడక ముందే, నిర్ణీత సమయం లోపల దానిని వినియోగించాలి.

వినియోగించాల్సిన సమయ వ్యవధి: సిమెంట్ మోర్టార్‌ను 30 నిమిషాల లోపు; సిమెంట్-సున్నం మోర్టార్‌ను 2 గంటల లోపు వినియోగించాలి.

వినియోగించడానికి మార్గదర్శకాలు

మెటీరియల్ నాణ్యత



- ఇసుకను 150 మైక్రాన్ జల్లెడలో జల్లించినప్పుడు అందులోని సూక్ష్మకణాలు 5% మించకూడదు మరియు 300 మైక్రాన్ జల్లెడ ద్వారా జల్లించినప్పుడు 20% మించకూడదు. ప్లాస్టరింగ్ కోసం ఇసుకకి ఆమోదయోగ్యమైన ఫైన్‌నెస్ మాడ్యూల్స్ పరిధి 1.25 నుండి 2.95 వరకు ఉంటుంది.

మందం అవసరాలు

- సింగిల్ కోట్‌లో ప్లాస్టర్ మందం 15 mm మించకూడదు.
- మల్టీ-కోట్ వేసేటప్పుడు, లోపలి కోట్ ఎల్లప్పుడూ పైన కోట్ కంటే మందంగా ఉండాలి.
- వరుస కోట్‌ల మధ్య 3–5 రోజుల విరామం ఉండేలా చూడండి.

మల్టీ-కోట్ వర్క్

- బహుళ కోట్‌లు వేస్తుంటే, తదుపరి కోట్‌తో సరైన బంధం ఏర్పడేలా చూడడం కోసం మొదటి కోట్ ఇంకా మెత్తగా ఉన్నప్పుడే దాని ఉపరితలాన్ని గరుకుగా చేయండి.

ఉపరితల రకం ఆధారంగా సిఫార్సు చేయబడిన మందం

ప్లెయిన్ నేపథ్యాల కోసం (ఇటుక, కాంక్రీట్ మరియు బిల్డింగ్ బ్లాక్‌లు):

a) సింగిల్ కోట్ : 15 mm వరకు

b) డబుల్ కోట్ : 15–20 mm (20 mm మించకపోవడం సముచితం)

c) కాంక్రీట్ ఉపరితలాలు: 15 mm మించకూడదు

d) మూడు కోట్‌లు : 25 mm వరకు

గమనిక: గరుకు రాతి కట్టడాలు, మెటల్ లాథింగ్ మరియు కలప లాథ్‌లు మీద చేపట్టే పునరుద్ధరణ పనుల కోసం సాధారణంగా మూడు కోట్‌లు సిఫార్సు చేయబడుతాయి.



సర్ఫేస్ క్రేజింగ్ నిరోధించడం

ఉపరితలం వేగంగా ఆరిపోవడం వల్ల కలిగే అధిక సంకోచం కారణంగా, ఉపరితలం మీద పగుళ్లు ఏర్పడతాయి. ఈ సంకోచం ప్రధానంగా ఉపరితలం మీద తన్యత పీడనం కలిగిస్తుంది. ఈ పీడనం తీవ్రంగా ఉంటే, అది ప్లాస్టర్ పూర్తి లోతు వరకు విస్తరించవచ్చు.



ఉపరితలం మీద పగుళ్లు నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

a సరైన-గ్రేడింగ్ ఇసుక ఉపయోగించండి మరియు మోర్టార్ మెటీరియల్స్ అన్నీ సరిగా కలిసేలా చూసుకోండి.

b మోర్టార్ తన్యతా గుణాలు మెరుగుపరచడం కోసం అడిటివ్‌లు లేదా ఫైబర్లు ఉపయోగించండి.

c ప్రతి కోట్ వేసేటప్పుడు ఆ పని సరిగా చేసినట్టు నిర్ధారించుకోండి.

d ప్రారంభ క్యూరింగ్ దశల్లో ఉపరితలం వేగంగా ఆరిపోకుండా చూసుకోండి.

e వరుస కోట్‌లుగా సున్నం వేసేటప్పుడు, అదనపు జాగ్రత్త వహించండి.

ఆమోదయోగ్యమైన సహన పరిమితులు

ప్లాస్టర్ రకం	గరిష్ట ప్రొజెక్షన్	గరిష్ట డిప్రెషన్
త్రీ-కోట్ ప్లాస్టర్	12 mm	20 mm
టూ-కోట్ ప్లాస్టర్	6 mm	12 mm

మెటీరియల్ నిష్పత్తి మార్గదర్శకాలు

20 mm మందం ప్లాస్టర్ కోసం (ప్రతి చదరపు మీటర్ కోసం):

మిశ్రమ నిష్పత్తి	సిమెంట్ (బ్యాగ్‌లు)	ఇసుక (క్యూబిక్ మీటర్లు)
1:3	0.228	0.24
1:4	0.170	0.24
1:5	0.138	0.24
1:6	0.111	0.24

12 mm మందం ప్లాస్టర్ కోసం (ప్రతి చదరపు మీటర్ కోసం):

మిశ్రమ నిష్పత్తి	సిమెంట్ (బ్యాగ్‌లు)	ఇసుక (క్యూబిక్ మీటర్లు)
1:3	0.150	0.015
1:4	0.108	0.015
1:5	0.092	0.015
1:6	0.075	0.015

పైన సూచించిన మార్గదర్శకాలు పాటించడం ద్వారా, మీ నిర్మాణాలకు గట్టిదనంతో పాటు రక్షణ అందించే అధిక నాణ్యత గల మరియు మన్నికైన ప్లాస్టర్ పినిషింగ్‌లు తీసుకురండి.

ప్రియా సిమెంట్™
బలానికే రారాజు

priyacement.official | www.priyacement.com

85529 85529

CELEBRATING 40 YEARS OF STRENGTH

PRIYA CEMENT™

STRENGTH THAT ROARS



GUIDELINES FOR PLASTERING

Best Practices for Durable and Crack-Free Plaster Finishes

Introduction

Plastering is a thin mortar layer applied over brick or block work that enhances aesthetic appearance of surfaces and acts as a damp-proofing barrier. It is typically applied to walls and ceilings - both interior and exterior - before application of putty and paint.

Types of Plaster:
Cement Plaster
Gypsum Plaster
Lime Plaster

Surface Preparation

- Ensure the surface is clean and free from dust, loose particles, and other debris.
- Dampen the surface before commencing plastering (avoid soaking).
- During masonry work, ensure raking of joints to a depth of 12 mm to provide a mechanical key for the plaster.
- When plastering over RCC surfaces, ensure deep impression hacking is carried out to improve adhesion.

Mortar Preparation



Important: Always add plaster materials to water - never add water to the dry mix. Once the mortar reaches the required consistency, it must be consumed within the specified time before initial setting occurs.

Working Time: Cement mortar should be used within 30 minutes; cement-lime mortar within 2 hours.

Application Guidelines



Material Quality

- Fines in sand should not exceed 5% when sieved through a 150-micron sieve and 20% through a 300-micron sieve. The acceptable fineness modulus for plastering sand ranges from 1.25 to 2.95.

Thickness Requirements

- The thickness of plaster in a single coat should not exceed 15 mm.
- In multi-coat applications, the lower (base) coat should always be thicker than the upper (finishing) coat.
- Allow a gap of 3–5 days between successive coats.

Multi-Coat Work

- If applying multiple coats, roughen the initial coat while still in the plastic state to ensure proper bonding with the subsequent coat.

Recommended Thickness by Surface Type

For plain backgrounds (brick, concrete, and building blocks):

a) **Single coat**: Up to 15 mm
b) **Double coat**: 15–20 mm (preferably not exceeding 20 mm)
c) **Concrete soffits**: Not exceeding 15 mm
d) **Three coats**: Up to 25 mm

Note: Three-coat applications are generally recommended for rough stone masonry, metal lathing, and renovation works on wooden laths.



Preventing Surface Crazing

Surface crazing occurs due to excessive shrinkage caused by rapid surface drying. This shrinkage induces tensile stress, primarily on the surface, which can extend through the full depth of the plaster, if severe.



Precautions to Avoid Surface Crazing:

a) Use well-graded sand and ensure thorough mixing of all mortar ingredients.
b) Consider using additives or fibres to improve the flexural properties of the mortar.
c) Ensure proper workmanship during the application of each coat.
d) Avoid rapid drying during the initial curing stages.
e) Exercise extra care when adding lime in successive coats.

Acceptable Tolerances

Plaster Type	Max. Projection	Max. Depression
Three-coat plaster	12 mm	20 mm
Two-coat plaster	6 mm	12 mm

Material Proportion Guidelines

For 20 mm Thick Plaster (per square metre):

Mix Ratio	Cement (Bags)	Sand (cum)
1:3	0.228	0.24
1:4	0.170	0.24
1:5	0.138	0.24
1:6	0.111	0.24

For 12 mm Thick Plaster (per square metre):

Mix Ratio	Cement (Bags)	Sand (cum)
1:3	0.150	0.015
1:4	0.108	0.015
1:5	0.092	0.015
1:6	0.075	0.015

Adhering to these guidelines will ensure high-quality, durable plaster finishes that enhance and protect your structures.


PRIYA CEMENT™
STRENGTH THAT ROARS

priyacement.official | www.priyacement.com

85529 85529

CELEBRATING 40 YEARS OF STRENGTH

ప్రియా సిమెంట్™
బలానికే రారాజు



ప్లాస్టరింగ్ కోసం మార్గదర్శకాలు

మన్నికైన మరియు పగుళ్లు లేని ప్లాస్టరింగ్ ఫినిషింగ్ కోసం ఉత్తమ పద్ధతులు